ఆగస్టు నెలలో శ్రీ కోదండరామస్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్ట్ నెలలో విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. ఆగస్టు 1, 31వ తేదీ పౌర్ణమి నాడు ఆలయంలో ఉదయం 9 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం జరుగనుంది. ఈ సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల ఊరేగి దర్శనం ఇవ్వనున్నారు.ఆగస్టు 5, 12, 19, 26వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. అనంతరం ఆలయంలో ఊంజల్‌సేవ జరుగనుంది.ఆగస్టు 14న పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం, సాయంత్రం 5.30 గంటలకు రామచంద్ర పుష్కరిణి వద్ద ఊంజల్ సేవ జరుగనున్నాయి.ఆగస్టు 16వ తేదీ అమావాస్య నాడు ఆలయంలో ఉదయం 7 గంటలకు సహస్ర కలశాభిషేకం జరుగుతుంది. రాత్రి 7 గంటలకు శ్రీ కోదండరామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం కటాక్షించనున్నారు.

అధ్యాపకులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - తిరుపతి : కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఐదు రోజులపాటు అధ్యాపకులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ తరగతులలో భాగంగా నాలుగవ రోజైన శనివారం సైబర్ సెక్యూరిటీ అండ్ చైన్ టెక్నాలజీ అనే అంశంపై తిరుపతి ఐఐటి కళాశాలకు చెందిన ప్రొఫెసర్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి. వెంకటరమణ ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అధ్యాపకులు కూడా ప్రస్తుత సాంకేతిక అభివృద్ధిని అందుపుచ్చుకోవాలని తెలిపారు .అప్పుడే విద్యార్థులకు అదునాతక సాంకేతికతపై తరగతులు బోధించగలరని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ డిజైన్ అటాచ్ అనే అంశంపై ఆయన ప్రయోగాత్మకంగా అధ్యాపకులకు తరగతులు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి తరగతులు ఉపాధ్యాయులకు జ్ఞానాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి విభాగాధిపతి మురళి కృష్ణ, సిఎస్సి విభాగాలుపతి స్వాతి వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులకు ఉపన్యాసం ఇచ్చిన వెంకటరమణను మెమొంటోతో ఘనంగా సత్కరించారు.

తిరుపతిలో సందడి చేసిన బేబీ చిత్రం యూనిట్

విశాలాంధ్ర - తిరుపతి : బేబీ చిత్రం యూనిట్ శనివారం రాత్రి తిరుపతిలో సందడి చేశారు. బేబీ చిత్రం విడుదలై విజయవంతంగా ప్రదర్శిస్తున్న నేపథ్యంలో చిత్రం యూనిట్ విజయోత్సవ యాత్రంలో భాగంగా శనివారం రాత్రి తిరుపతికి విచ్చేశారు. ఈ సందర్భంగా బేబీ చిత్రం ప్రదర్శిస్తున్న సంధ్య థియేటర్కు చేసుకొని థియేటర్లో అభిమానుల మధ్య సందడి చేశారు. చిత్రం నటీ నటులు థియేటర్కు రావడంతో ప్రేక్షకులు కేరింతలు చేస్తూ హెూరెత్తారు. ప్రేక్షకులతో కలిసి చిత్రం యూనిట్ విజయానందాన్ని పంచుకున్నారు. అనంతరం ఓ ప్రైవేట్ హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బేబీ చిత్రం దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ తాను పెట్టి పెరిగింది నెల్లూరు అయినా తనకు అత్యధికంగా మిత్రులు ఉన్న నగరం తిరుపతి అని తెలిపారు. తన దర్శకత్వంలో ప్రేమ కథాంశంగా రూపొందించిన బేబీ చిత్రం విడుదలై రెండవ వారం కూడా విజయవంతంగా ప్రదర్శించడం సంతోషకరమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలైన ఈ చిత్రం పది సెంటర్లలో నాన్ స్టాప్ గా సాగుతూ ప్రేక్షకుల ఆదరణ పొందుతన్న సెంటర్లో తిరుపతి ప్రథమ స్థానంలో ఉండడం మరింత ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పల్లెటూరు అమ్మాయి పట్టణానికి విచ్చ అక్కడ ప్రేమలో పడితే ఆ ప్రేమ ముగ్గురి మధ్య మూడు ముక్కలాట ఆడినా తొలి ప్రేమ చిరస్థాయిగా శాశ్వతంగా నిలిచిపోతుందన్న సరికొత్తతో అందించిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించడం చాలా సంతోషమన్నారు. ఈ చిత్రం పట్ల యువత చూపుతున్న ఆదరణ మరువ లేనిదన్నారు. హీరోలు ఆనంద దేవకొండ, విరాజ్ అశ్విన్, హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ తాము నటించిన చిత్రం విజయవంతానికి సహకరిస్తూ తమకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్రేక్షకులు, అభిమానుల ఆదరణ మరువలేనిదని ఈ సందర్భంగా కృతజ్ఞతులు తెలియజేశారు.

సోషల్ మీడియా కన్వీనర్‌కు జీవిత భరోసా కల్పించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి జగనన్న లేబెట్ ప్రాంతానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త, ప్రస్తుత వైసిపి వెంకటగిరి పట్టణ సోషల్ మీడియా కో - కన్వీనర్ బొమ్మిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తన ఇంటి మిద్దె మీద నుండి క్రింద పడి పోయి, గుండె కింది భాగం నుండి స్పర్శ కోల్పోయి నడవలేని స్థితిలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నాడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగించేవాడు. సమాచారం తెలుసుకున్న వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి 14న బొమ్మిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇంటికి వెళ్లి, పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆరోగ్యం మెరుగుపడటానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నేదురుమల్లి హామీ ఇచ్చారు. వైయస్సార్ నేతన్న నేస్తం 5 వ విడత నిధులు విడుదల చేయుడానికి వెంకటగిరికి వచ్చిన ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి బొమ్మిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని తన కుటుంబ సభ్యులతో కలిసేలా సభా వేదిక వద్ద ఏర్పాటు చేశారు. సీఎం జగన్ ను కలిసిన బొమ్మిరెడ్డి తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభం నుండి పార్టీ కోసం ఎలా కృషి చేసింది అదేవిధంగా తాను ఎలా ప్రమాదానికి గురి అయిన విషయం తెలియజేశారు. తన ఆరోగ్యాన్ని సీఎం నిధుల ద్వారా బాగు చేయించాలని బాధితుడు సీఎం జగన్ ను కోరారు.

దేశంలో మోడీ పాలనలో మైనార్టీలకు రక్షణ ఎక్కడ :ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-పీలేరు:-దేశంలో మోడీ పాలనలో మైనార్టీలకు రక్షణ ఎక్కడ అని ప్రజాసంఘాలు అగ్రహించాయి. పీలేరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ కూడలి నందు అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసినివాళులర్పించారు.మాలమహనాడు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు దేశంలో మోడీ పాలనలో ఎస్సీ,ఎస్టీ, క్రైస్తవ, మైనార్టీలకు రక్షణ కరువైందని మదనపల్లి -తిరుపతి జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శసిస్తూ ధర్నా నిర్వహించి ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జాస్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లురూ రాజేశ్వరి, మైనార్టీ మండల అధ్యక్షురాలు పఠాన్ హసీనా, ముస్లిమ్ జె.ఎ.సి,నాయకులు పఠాన్ మౌలా,అమీర్,మాలమహనాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,వి.సి.కె,పార్టీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి,పాలకుంట శ్రీనివాసులు, బి.యస్.పి.పీలేరు నియోజకవర్గ ఇంచార్జి చీకటిపల్లి ఎర్రప్ప, ఏపీ ,యం. ఆర్.పి.యస్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేలూరు గురునాథం, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్మికుల సంఘం అధ్యక్షులు ధనాసి వెంకట్రాయ్య,మాలమహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిగారి వెంకటస్వామీలు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో వివిధ రాష్ట్రాలలో ఎస్సీ,ఎస్టీ, క్రైస్తవ, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని ఇటీవల మణిపూర్ లో గిరిజన మహిళలపై హత్యలు,హత్యాచారాలు,ప్రపంచ దేశాల ముందు తల దించుకునేలా చేశాయన్నారు. బీజేపీ పాలనలో తప్ప మన దేశ ప్రతిష్ఠ ఇంతగా దిగజారలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు కార్యక్రమంలో మాలమహనాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,జాస్ జిల్లా లీగల్ అడ్వైజర్ గుండ్లురూ సదాశివ,మచ్చ రెడ్డప్ప, ముస్లిమ్ జె.ఎ. సి,నాయకులు ఖాదర్ వల్లి,సాదిక్,మౌలాలిసాబ్ తమీమ్,మేముసైతం సమాజం కోసం వ్యవస్థపకులు షేక్ షాహీన షా,మోద్దీన్ బాషా(బజ్జు),జాస్ అన్నమయ్య జిల్లా నాయకులుముల్లంగి క్రిష్ణయ్య, పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రబల్లి మల్లికార్జున,ఆరమడకల నాగరాజ,జాస్ నాయకులు మల్లికార్జున, సురేంద్ర, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

సారూ...! చదువుకునే దెలా..?

ఇంటర్ పాఠ్యపుస్తకాల పంపిణీకి మంగళం

సొంతంగా కొనుగోలు చేయాలని అధికారుల హితవు

విశాలాంధ్ర-తొట్టంబేడు : వైసీపీ ప్రభుత్వం చేసుకునే ప్రచారంలో విద్య ఒక ప్రధాన అంశంగా ఉంటోంది. విద్యా రంగ అభివృద్ధికి రూ. వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటోది. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. మూడేళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపు స్తకాలు ఇవ్వడం లేదు. దీంతో పేద విద్యార్థులు కొనుక్కోడానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నారు. ఇంటర్ సబ్జెక్టులు బోధిస్తున్న అధ్యాపకులకు మాత్రం నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రభుత్వం చెబుతోంది. పాఠ్యపుస్తకాలు లేక కొందరు విద్యార్థులు సీనియర్ విద్యార్థులతో పాత పుస్తకాలు తీసుకుని చదువుకుంటున్నారు. మరి కొంతమంది లెక్చరర్లు చెప్పే పాఠాలను నోట్ పుస్తకాల్లో రాసుకుని పరీక్షలకు సిద్ధమవుతున్నారు.తిరుపతి జిల్లాలో 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో మొదటి సంవత్సరం చదివే విద్యార్థులు సుమారు 1,800మంది ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు 3,371మంది ఉన్నారు. వీరందరికీ 14,962 పాఠ్య పుస్తకాలు అవసరం. గతంలో ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసేది. అయితే జగన్ ముఖ్యమంత్రి అయ్యాక మూడేళ్లుగా ప్రభుత్వం పాఠ్యపుస్తకాల సరఫరా నిలిపి వేసింది. జగనన్న అమ్మఒడి పథకం కింద డబ్బులు మంజూరు చేస్తున్నందున... ఆ సొమ్ముతో విద్యార్థులు పాఠ్యపుస్తకాలు సొంతంగా కొనుక్కోవాలని ఇంటర్ బోర్డు అధికారులు చెబుతున్నారు. గత ఏడాది ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు... చివరకు వార్షిక పరీక్షలు రెండు నెలల ముందు తాము ఇవ్వలేమంటూ చేతులెత్తేశారు. ఇంటర్ విద్యార్థులు పాఠ్య పుస్తకాలు లేకుండానే పరీక్షలకు సిద్ధం కావాల్సి వచ్చింది. పాత పుస్తకాలే ఆధారం పాఠ్యపుస్తకాలు బయట కొనుగోలు చేసుకోవాలని చెప్పడంతో విద్యార్థులు ఇ బ్బందులు పడుతున్నారు. ఈ విద్యా సంవత్సరం జూన్ 1వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభమయ్యాయి. అయితే ప్రభుత్వం తాము పాఠ్యపుస్తకాలు సరఫరా చేయలేమని చేతులెత్తేసింది. మార్కెట్లో కొత్త పుస్తకాలు కొనాలంటే రూ.1500 నుంచి రూ.2వేల దాకా ఖర్చు అవుతోంది. దీంతో చాలా మంది విద్యార్థులు పాత పుస్తకాలు తీసుకుని చదువుకోవాల్సి వస్తోంది. అందరూ పేద విద్యార్థులే తిరుపతి జిల్లాలో ఉన్న 22 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధికారిక గణాంకాల ప్రకారం ఈ విద్యా సంవత్సరంలో 5,171 మంది చదువుతున్నారు. వీరందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. వీరికి కుటుంబం గడిచేదే కష్టం. తమ బిడ్డలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని... వారికి ప్రపంచం చూపాలనే ఆశయంతో వారిని కళాశాలకు పంపుతున్నారు. కొందరు విద్యార్థులు పట్టణాలకు వచ్చి హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. మరి కొందరు ఆటోలలో, బస్సులలో వచ్చి చదువుకుంటున్నారు. ఈ ఖర్చు భరించడమే తల్లిదండ్రులకు భారం. పుస్తకాలు కూడా కొనాలంటే ఎలా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజనానికి మంగళం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారు. ఇది వారికి వరంగా ఉండేది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులే అధికంగా ఉండటం... ఉదయమే వారు ఇళ్ల నుంచి కళాశాలలకు వస్తుండటంతో మధ్యాహ్న భోజనం వారికి అందించాలన్న ఉద్దేశంతో 2018లో నాటి టీడీపీ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది. దాని ఫలితంగా హాజరు శాతం కూడా భారీగా పెరిగింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ఆపేసింది. దీంతో గ్రామీణ విద్యార్థులు ఆకలితో చదువుకోవాల్సి వస్తోంది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. పది శాతం పైగా పెరిగిన ఫీజులు గత విద్యాసంవత్సరంతో పోల్చితే ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు 10 శాతం మేర ఫీజులు పెంచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు అన్ని రకాల ఫీజులతో కలిపి రూ.2010. ఇక ఆర్ట్స్ గ్రూపులు (హె న్ఈసీ, సీఈసీ) రూ.1830, ఒకేషనల్ సాంకేతిక విద్యా కోర్సులకు రూ.2,434 వసూలు చేస్తోంది. ఇందులో స్పెషల్ జుడిషన్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, సొసైటీ ఫీజు ఇలా అన్ని రకాల ఫీజులు కలిపి మరో రూ.1,500 అవుతుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు స్పెషల్ ఫీజు మాత్రమే చెల్లించాలి. సైన్సు గ్రూపు విద్యార్థులు రూ.1,385లు ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులు రూ.942లు చెల్లించాలి. పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండు చేస్తున్నాయి. పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ ఆపేయడం బాధాకరమంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోక పోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ముగిసిన

అధ్యాపకుల శిక్షణా తరగతులు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి- కరకంబాడి మార్గమధ్యంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజులపాటు నిర్వహించిన అధ్యాపకులు శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిసాయి. చివరి రోజు అయిన ఆదివారం అప్లికేషన్స్ లేయర్ డి ఓ ఎస్ అటాక్స్ అనే అంశం పైన తిరుపతి ఐఐటీ కి చెందిన డాక్టర్ నిఖిల్ త్రిపాఠి ఉపన్యాసం ఇవ్వగా, మరొకరు డిజైన్ ఆఫ్ అడ్వాన్స్ సెక్యూరిటీ సిస్టం ఫర్ క్లౌడ్ సెక్యూరిటీ అనే అంశంపై డాక్టర్ కమలాకాంత్ సేతి ఉపన్యాసము ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో సాంకేతిక విద్య చాలా అవసరమని తెలియజేశారు. అడ్వాన్స్ సెక్యూరిటీ ఫర్ క్లౌడ్ అనే అంశం అధ్యాపకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అధ్యాపకులు కూడా ప్రస్తుత సాంకేతిక అభివృద్ధిని అందుపుచ్చుకోవాలని తెలిపారు .అప్పుడే విద్యార్థులకు అదునాతక సాంకేతికతపై తరగతులు బోధించగలరని అన్నారు.వీరితోపాటు డాక్టర్ మహమ్మద్ రఫీ రీసెర్చ్ చాలెంజెస్ ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ వేరియస్ టూల్స్ టు రిసాల్ సైబర్ సెక్యూరిటీ ఇష్యూస్ అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి తరగతులు ఉపాధ్యాయులకు జ్ఞానాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి విభాగాధిపతి మురళి కృష్ణ , సిఎస్సి విభాగాలుపతి డాక్టర్ ఆర్. స్వాతి, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులకు ఉపన్యాసం ఇచ్చిన వారిని మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ తరగతులు నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన జేఎన్టీయూ ఏ యూనివర్సిటీ కి ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వైభవంగా మాతమ్మ తిరునాళ్ళు

విశాలాంధ్ర- రామచంద్రాపురం: మండలంలోని అనిచెరువులో నిర్వహిస్తున్న మాతమ్మ తిరుణాళ్లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ పాల్గొన్నారు అని చెరువు గ్రామంలో మాతమ్మ తిరునాళ్ళు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం ప్రతాప్ స్వామీజీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చేరుకున్న ప్రతాప్ స్వామీజీకి . స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పూజారి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అమ్మవారి తీర్థప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవా ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్, సందీప్, సదాశివ పాల్గొన్నారు.

పీలేరులో నల్లారి కిషోర్ కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరులోఆదివారం ఇంటింటికి నల్లారి" కార్యక్రమనికి విచ్చేసిన టీడీపీ పీలేరు నియోజకవర్గ ఇంచార్జి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కీ కావలిపల్లె,యల్లమంద క్రాస్ లకు చెందిన స్థానికులు ఘనస్వాగతం పలికారు.నల్లారి కిషోర్ ఇంటింటికీ తిరుగుతు పేరు,పేరున ప్రతి ఒక్కరిని పలికరించారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి బాబురెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లెల రెడ్డిబాషా, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ంతో సాధికారకమిటీ కార్యదర్శి పురం రామ్మూర్తి, యల్లెల రెడ్డెప్పరెడ్డి, మాజీమండల అధ్యక్షులు అమరనాథరెడ్డి, దళవాయి సురేష్ కుమార్ రెడ్డి,(కంచిసూరి) ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర,నియోజకవర్గ ప్రముఖనేత కొత్తపల్లి శ్రీనాథరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, కలికిరి గిరీన్ మద్దెల,వాసునూరి చంద్రశేఖర్,శివశంకర్, షామియాన జయన్న, కృష్ణయ్య,తెలుగు యువత అధ్యక్షులు నల్లారిరియాజ్, లక్ష్మీప్రసాద్, (చిన్న)ఫైరోజ్, మైనార్టీ నాయ కులు ఖాన్ బాషా,షౌఖత్,వైన్స్ ఖాదర్, పురుషోత్తం రెడ్డి,హనీఫ్,"ఒజీన్ రెడ్డిబాషా,గాజుల రవికుమార్, రైతు సంఘంనాయకులు అమరనాథ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి, బుజ్జి,స్పోర్ట్స్ మల్లి,నియోజకవర్గ బిసి అధ్యక్షులు వసంతల రాజా, వరంపాటి రెడ్డెప్ప రెడ్డి,గాండ్ల విజయ్ కుమార్, మొహమ్మద్ పీర్,ఆర్టీసీ నల్లగుట్ట మస్తాన్, సీనియర్ నాయకులు జాఫర్, సుబ్బయ్య, ఖాజాపీర్, రెడ్డిముని, బాబు రమేష్,రాజా మహేష్, అబ్దుల్లా, రహంతుల్లా, అప్పస్వామి, రమాదేవి, అనూరాధ,లక్ష్మీ కాంతమ్మ, షమ,ఎర్రగుంట్లపల్లి అమర నాదరెడ్డి,కప్పరం చంద్రయ్య,మిట్టమీద శివ,సోని బాషా,మహేష్ గంజి,మంజు, షఫీ,షరీఫ్, సురేష్, క్రాంతి, నాగరాజా, రవి నాయక్, వెంకట రమణానాయక్,అరటికాయల శేఖర,తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పేద ప్రజల ఆరాధ్య దైవం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కోరారు. తొట్టంబేడు మండల పరిధిలోని రామచంద్రాపురంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బియ్యపు మధుసూదనరెడ్డి హాజరయ్యారు. ఈయనకు స్థానికులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. బియ్యపు మధు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వారికి వివరించారు. పార్టీలకు అతీతంగా నవరత్నాలను అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో కూడా జగన్ ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వాసు నాయుడు, చంద్రయ్య నాయుడు, సర్పంచ్ సుబ్బయ్య, ఎంపీటీసీ కన్నలి భాస్కర్ రెడ్డి, రవీందర్ నాయుడు, భాస్కర్, ఎంఆర్ రాజ ప్రకాష్, సందీప్ రెడ్డి, మెహబూబ్ భాషా, షబ్బీర్ భాషా, షరీఫ్ , చందమామల కోటయ్య, వెంకటేష్, గోవిందస్వామి, రమేష్ ,షమీ, సమీర్, అబ్బా ,సైదీ, మోహన్ కృష్ణ, సుభాన్, శివ, ఆజాద్, వసీం, శ్రీవారి సురేష్, చింత రాజేంద్ర, లక్కమనేని కృష్ణ, చెంగల్ రాయులు , మణినాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, కొన్నలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణాద్రి హాస్పిటల్ గత ఏడాది మోకాలి కీలు మార్పిడి

ఆపరేషన్ చేయించుకున్న వారి క్రీడా సమ్మేళనం

విశాలాంధ్ర - తిరుపతి : ఎముకుల డాక్టరని సంప్రదించే వారిలో 30 శాతం మంది మోకాళ్ళ నొప్పులతో బాధపడే వారే వస్తున్నారు. ఎక్కువమంది 60 కి పై బడిన వయస్సు వారే వస్తున్నప్పటికి, తక్కువ వయస్సు వారుకూడ ఎక్కువగానే వస్తున్నారు. మోకాళ్ళు నెప్పి వచ్చిన వారందరికి ఆపరేషన్ అక్కర లేదని, ఎవరైతే నెప్పిమూలంగా నిద్ర పోలేకపోతారో, మరియు ఎవరైతే ప్రతి రోజు నెప్పిమాత్రలు వాడాల్సిన పరిస్థితి ఉంటుందో వాళ్ళకు మాత్రమే ఆపరేషన్ అవసరమని, మిగిలిన వాళ్ళు డాక్టరు సలహా మేరకు జాగ్రత్తలు పాటిస్తూ వ్యాయామము చేయటము ద్వారా నెప్పి నుంచి ఉపసమనం పొందవచ్చని డాక్టర్ సునందకుమార్ రెడ్డి చెప్పారు.మోకాలి కీలు మార్పిడి ఆపరేషన్కు తరువాత మెరుగైన జీవన ప్రమాణాలకు అవకాశానికి నిదర్శనంగా క్రీడా సమ్మేళనం జరిగింది. ఇటువంటి సమ్మేళలను గతములో కూడ నిర్వహించామని గత మూడు సంవత్సరాలగా కోవిడ్ వలన నిర్వహించలేకపోయామని, కాని ఇక ముందల ప్రతి సంవత్సరము నిర్వహిస్తామని చెప్పారు. ఈ క్రీడా సమ్మేళనం వలన ప్రజల్లో మోకాలి కీళ్ళ మార్పిడి ఆపరేషన్ మీద ఉన్నటువంటి అపోహలు, అనుమానాలు తొలిగిపోతాయని డాక్టర్ సునందకుమార్ రెడ్డి తెలియజేసారు. ఈ క్రీడా సమ్మేళనంలో పాల్గొంటము ద్వార మోకాళ్ళు మార్పిడి చేసుకున్నవారు ఇంకా మెరుగైనటువంటి గణనీయమైన మెరుగుదల గురించి మాట్లాడారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీల గురించి ఆలోచించే వారికి ఈ కథనాలు ఆశ మరియు ప్రేరణ కలిగించాయి.ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ముని తన ప్రగాఢ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ఎల్లప్పుడూ ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి మరియు శస్త్రచికిత్స అనంతర దశలో కూడ పేషెంట్లుకు సహాయం చేయడానికి కట్టుబడి ఉంటుందని, వారు సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతున్నారని తెలియజేశారు. ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ గురించి ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ హెల్త్‌కేర్ లిమిటెడ్ జిసిసి,భారతదేశంలో పనిచేస్తున్న అతిపెద్ద ప్రైవేట్ హెల్త్‌కేర్ సర్వీస్ ప్రొవైడర్‌లలో ఒకటి.క్లినికల్ ఎక్సలెన్స్‌పై అంతర్లీన ప్రాధాన్యతతో,మా ద్వారా ప్రాథమిక,ద్వితీయ, తృతీయ,క్వార్టర్నరీ హెల్త్‌కేర్‌లో బలమైన ఉనికిని కలిగి ఉన్న ప్రపంచంలోని కొన్ని సంస్థలలో మేము ఒకటి.భారతదేశంతో సహా ఏడు దేశాల్లో 30 ఆసుపత్రులు,121 క్లినిక్‌లు, 459 ఫార్మసీలు,19 ల్యాబ్‌లు, 140 రోగుల అనుభవ కేంద్రాలు.మేము ప్రస్తుతం ఉన్న భౌగోళిక ప్రాంతాలలో 3,622 మంది వైద్యులు మరియు 8,095 మంది నర్సులతో సహా 28,400 మందికి పైగా అంకితభావంతో కూడిన సిబ్బందిని కలిగి ఉన్నాము, మా విభిన్న వాటాదారులకు సరళమైన మరియు బలమైన వాగ్దానాన్ని అందజేస్తున్నాము.అస్త్ర మెడికేర్,అక్సు బ్రాండ్‌లలో మా విభిన్నమైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా జీ.సి.సి రాష్ట్రాల్లోని అన్ని ఆర్థిక విభాగాలను చేరుకుంటాము. భారతదేశంలోని 214 ఫార్మసీలతో సహా ఆల్ఫాన్ రిటైల్ ఫార్మసీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆస్టర్ నుండి బ్రాండ్ లైసెన్స్‌తో నిర్వహిస్తోంది.

శ్రీనివాససేతు స్లాబ్ పనులు పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి :తిరుపతి శ్రీనివాస సేతు ప్రాజెక్టులో రైల్వే వంతెనపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల్లో భాగంగ డెక్ స్లాబ్ పనులను ఆదివారం మధ్యాహ్నం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి ఆర్టీసి బస్టాండ్ సమీపాన, రైల్వే ఓవర్ బ్రిడ్జిపై శ్రీనివాస సేతు పిల్లర్లపై గెడ్డర్లు అమర్చే పనులను గత వారమే పూర్తి చేయడం జరిగిందని, గెడ్డెర్లపై డెక్ స్లాబ్ పనులు జరుగుతున్నాయని, డెక్ స్లాబ్ వేసిన అనంతరం దానిపై బిటి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. ఆర్వోబికి ఇరువైపులా వున్న స్పాన్స్ పై సెగ్మెంట్స్ కూడా ఒక వైపు పూర్తి అయ్యిందని, మరొక వైపు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నెల చివరి కంతా అన్ని పనులు పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, పనులు ఎక్కడా ఆలస్యం కాకుండా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగ స్వామి, ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

పేదలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సహకారంతో ఆదివారం బాలాజీ నగర్ లోని ప్రగతి కార్యాలయంలో నిరుపేదలైన 15 కుటుంబాలకు 18 రకాల ఫలసరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ పొణకా ఆదిశేషా రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన గుర్తుండి పోయేలా ప్రతినెలా ఫలసరుకుల పంపిణీ కార్యక్రమం మల్లికార్జున్ రెడ్డి నిర్వహించడం అభినందనీయమన్నారు. పొణకా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పిడి కరిముల్లా, టీచర్ మామడూరు రాధయ్య, కార్పొరేషన్ రవికుమార్, ఐటిఐ ప్రభాకర్, కేఆర్ఎం, వాచ్ షాప్ రాము, కుమార్ నాయుడు, పూర్ణచంద్ర, పిల్లిల శ్రీను, నాగరాజు, కృష్ణారెడ్డి, సివిఆర్ న్యూస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం గూడూరు సీఐటీయూ పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు మున్సిపల్, ఆటో, బిల్డింగ్, ఆర్టీసీ, అంగన్వాడి సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి బి.గోపినాథ్ అధ్యక్షత వహించారు. ఈ మహాసభలో సిఐటియు అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్మిక ఉద్యోగుల సమస్యలను వివరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, ఉద్యోగుల పట్ల చిన్న చూపు చూస్తున్నదన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. అనంతరం నూతన కార్యదర్శి వర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గూడూరు పట్టణ సీఐటీయూ అధ్యక్షులుగా బివి. రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సురేష్, కోశాధికారిగా బి. గోపీనాథ్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎస్. రామయ్య, పుట్టా శంకరయ్య, గుర్రం రమణయ్య, కె.ఉషను, కార్యదర్శు లుగా బి. మల్లికార్జున బిఎస్. ప్రభావతి, శ్రీనివాసులును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, భవన కార్మిక సంఘం నాయకులు శంకరాచారి, సుబ్బయ్య, పామంజి మణి, ఎస్. ముత్యా లయ్య, ఎల్ఐసి, పోస్టల్, ఆర్టీసి, బిఎస్ఎన్ఎల్ నాయకులు పాల్గొన్నారు.

హేమ సుందర రెడ్డికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: శ్రీ విశ్వ జ్యోతి విజ్ఞాన సంస్థ వారి ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకున్న బండి హేమ సుందర్ రెడ్డి విశాఖపట్నంలో జరిగినటువంటి సదస్సులో పారిశ్రామిక రంగంలో మరియు యువతకి ఉపాధి కల్పనలోబండి హేమ సుందర రెడ్డి గారు చేస్తున్నటువంటి సేవలను గుర్తించినటువంటి విశ్వ జ్యోతి విజ్ఞాన సంస్థ హైదరాబాద్ వారు గౌరవ డాక్టరేట్ ని ప్రధానం చేయడం జరిగింది తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు వారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హేమ సుందర రెడ్డి గారు మాట్లాడుతూ ఈ డాక్టర్ రావడం చాలా ఆనందమని సమాజం పట్ల నాకు బాధ్యత పెరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పండితులు పారిశ్రామికవేత్తలు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలైన దివ్యాంగులకు ప్రతినెలా ఫలసరుకులు అందించే రోటరీ దివ్యాంగుల భరోసా కార్యక్రమాన్ని గూడూరు డీఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ లో రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు నరసప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులైన దివ్యాంగులు, రోటరీ వెస్ట్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, నాసిన నాగులు, నాగరాజు, హరినాథ్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, గిరిబాబు, సేగు శ్రీనివాసులు, వాసు గౌడ్, కృష్ణం రాజు, సెక్రటరీ శివ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దాతగా శ్రీ వెంకటేశ్వరా డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు,రోటరీ వెస్ట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రొటెరియన్ శ్రీనివాసులు వ్యవహరించారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - పుంగనూరు : ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయల ఎదుట పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాలు నిర్వహించామని, ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు నాణ్యమైన భోజనం లేక, సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెరిగిన నిత్యావసరల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు.అధికారంలోకి రాక ముందు జగన్మోహన్ రెడ్డి గారు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల్ని మోసం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ఇంటర్మీడియట్ విద్యార్థులకు గతంలో ప్రభుత్వం ఉచితంగా మెటీరియల్స్ ఇచ్చేవారని, కానీ ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.డిగ్రీ విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న మేజర్, మైనర్ సబ్జెక్టు విధానాన్ని విరమించుకోవాలని.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పే వారు కరువయ్యారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం:77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు.నూతన జాతీయ విద్యా విధానం వలన రాష్ట్రంలో వేల సంఖ్యలో స్కూల్స్ మూతపడ్డాయని 3,4,5 తరగతుల విలీనం వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు.విశ్వవిద్యాలయలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 25వ తేదీన జరుగుతున్న బంద్ ను జయప్రదం చేయాలని విద్యా సంస్థ యాజమాన్యాలకు , తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రేవంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని వెన్నుపోటు రాజకీయాలు చేసినా వచ్చేది జగనన్నే:నారాయణస్వామి

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : చంద్రబాబు నాయుడు ఎన్ని వెన్నుపోటు రాజకీయాలు చేసిన రాబోయే ఎన్నికల్లో కూడా జగనన్న ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు వేల్కూరు సచివాలయ పరిధిలో ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి నవరత్న పథకాలు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు సమస్య ఉంటే అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు తర్వాత విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబుదని ఒక భార్య ఉండగా మరొకరిని తల్లిని చేసిన ఘనుడు ఆడవారి జీవితాలతో ఆడుకున్న ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా నిస్వార్థంగా పనిచేస్తున్న వాలంటరీ వ్యవస్థను గురించి మాట్లాడడం సిగ్గుచేటని ఆయన అన్నారు ఇలాంటివారు ఎన్ని కుళ్ళు కుతంత్రాల రాజకీయాలు చేసిన నిత్యం ప్రజల కోసమే పనిచేస్తున్న జగనన్నను ఏమి చేయలేరన్నారు తరువాత రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు జగనన్న అందిస్తున్న నవరత్న పథకాలే రాబోయే ఎన్నికల్లో 175 స్థానాలు వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు అందిస్తారని ప్రజల ఆశీస్సులు ఉండగా ఇలాంటి వెన్నుపోటు దారులు జగనన్నను ఏమి చేయలేరని ఆయన అన్నారు కార్యక్రమంలో వైసిపి నాయకులు పూర్ణ చంద్ర రెడ్డి గుణశేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి బాబు రెడ్డి అధికారులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెదేపా పాలనలోనే యువతకు ఉజ్వల భవిత

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : గంజాయిమత్తుతో యువత భవితను అప్పుల దరిద్ర పాలనతో రాష్ట్ర భవితను సర్వ నాశనం చేసిన తుగ్లక్ పాలనను గద్దె దింపే బాధ్యత యువతదే వరదయ్యపాలెంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ కార్యక్రమం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెదేపా పాలనలోనే యువతకు ఉజ్వల భవిత అని అప్పులతో దరిద్ర పాలన సాగిస్తున్న తుగ్లక్ జగన్ పాలనలో రాష్ట్ర భవిత యువత భవిత సర్వ నాశనం చేశాడని తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు క్రిష్ణా యాదవ్ అన్నారు వరదయ్యపాలెంలో ఆదివారం తెలుగు యువత ఆధ్వర్యంలో మిషన్ రాయలసీమ కార్యక్రమం నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మీపతి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి డీవీ శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు చంద్రబాబు మ్యానిఫెస్టోలో ప్రకటించారని, తెదేపా పాలన లో యువతకు ఉజ్వల భవిత ఉంటుందని యువత ప్రజల్లో చైతన్యం కల్పించేలా ప్రచారం చేయాల్సిన బాధ్యత తెలుగు యువతదేనని అన్నారు.తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ టీడీపీ పాలనలో ఎన్నో పరిశ్రమలుతో యువతకు ఉపాధి లభించగా, నాలుగేళ్ల సైకో జగన్ పాలనలో ఉన్న పరిశ్రమలు పరారు కాగా ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆరోపించారు.ఓటర్ల రీ సర్వేను తెలుగు యువత నాయకులు అప్రమత్తంగా గమనించాలని, దొంగ ఓటర్లు తో, టీడీపీ సానుభూతి ఓట్లను తొలగించి ఎన్నికల్లో గెలిచేందుకు వైసీపీ చేస్తున్న కుట్రలు కుతంత్రాలను అడ్డుకోవలని కోరారు.తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత మధుబాబు మాట్లాడుతూ వర్గ విభేదాలను పక్కన పెట్టి, రాష్ట్ర ప్రగతి ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబును సీఎం చేయాలనే ఏకైక ఆశయంతో అరాచక వైసీపీ పాలనను తరిమి కొట్టడానికి సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నిర్మల్, యూనిట్ ఇంచార్జి కుమార్, తెలుగు యువత ప్రతినిధులు నూతలపాటి హరిప్రసాద్ చౌదరి, అజయ్, ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకుడు వెంకయ్య, పృధ్వి చౌదరి,రమణ చౌదరి,కన్నయ్య చౌదరి,శరవణ శెట్టి,తెలుగు యువత జిల్లా కృష్ణ యాదవ్,ప్రశాంత్,అల్తాఫ్,బొర్రా నవీన్,తదితరులు పాల్గొన్నారు

పారదర్శకంగా ఓటరు పరిశీలన జరగాలి

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటర్ల పరిశీలన కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని చిత్తూరు జిల్లా టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. ఓటర్ల పరిశీలన కార్యక్రమం బిఎల్‌వో ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని తుంబపాళ్యం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన ఓటర్ల జాబితా పరిశీలన తీరును సందర్శించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిరంజీవి, మండల రైతు విభాగం ఉపాధ్యక్షులు గోవింద యాదవ్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను వెంటనే పరిస్కారించాలి:జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర -చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ కోర్టులలో పెండింగ్ లో ఉన్న పాత కేసులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. బీమరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన జిల్లా జ్యూడిషియల్ అధికారులతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్ లో ఉన్న పాత కేసుల పరిస్కారించుటకు తీసుకోవలసి అంశాల కు సంబంధించి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి లు, అదనపు జిల్లా సెషన్స్ జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు,జూనియర్ సివిల్ జడ్జీల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ కోర్టులలో పెండింగ్ లో ఉన్న పాత కేసులను త్వరగా పరిష్కరించడానికి సంబందితా న్యాయ మూర్తులు, న్యాయవాదులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టులలో ఉన్న వివిధ రకాల పాత కేసులకు సంబంధించి కోర్టుల వారి గా సీనియర్, జూనియర్ సివిల్ జడ్జీలతో సమీక్షించారు. ఈ సమావేశములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్,చిత్తూరు, తిరుపతి,శ్రీకాళహస్తి, నగరి,పుత్తూరు,పీలేరు,పలమనేరు,పుంగనూరు, మదనపల్లి కోర్టుల ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి లు, అదనపు జిల్లా సెషన్స్ జడ్జీలు, సీనియర్ సివిల్ జడ్జీలు,జూనియర్ సివిల్ జడ్జీలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పద్నాలుగు ఏనుగుల గుంపు సంచారం

అరటి, కేబేజి తోటల ధ్వంసం: రూ.6.5 లక్షల పంట నష్టం

విశాలాంధ్ర - వి. కోట: మండల పరిధిలోని అటవీ సమీప ప్రాంతాలైన మద్దిమాకులపల్లి, కప్పట్లబండ, తదితర ప్రాంతాల్లో పద్నాలుగు ఏనుగుల గుంపు సంచరిస్తూ పంటల పై దాడిచేసి తిని తొక్కి నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునే ప్రయత్నం లో రైతులకు కంటి నిండా నిద్ర లేకుండా పోతోంది. ఏనుగుల గుంపు సంచారం విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అర్ధరాత్రిళ్ల వరకు అటవీ సమీప ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తున్నారు. అయినా ఏనుగుల గుంపు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారుతూ పంటలపై దాడులు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి వరకు ముదరందొడ్డి పంచాయతీ పరిధిలోని మద్దిమాకులపల్లి వద్ద అటవీ శాఖ సిబ్బంది కాపు కాశారు. అదే సమయంలో ఏనుగులు కప్పట్లబండ గ్రామ సమీపంలో సంచరిస్తున్నారు సమాచారం రావడంతో ఏనుగులను అడవిలోకి తరిమేందుకు వెళ్లగా అంతలోనే ఏనుగుల సమూహం మద్దిమాకులపల్లి లోకి జొరబడ్డాయి. గ్రామానికి చెందిన సోమశేఖర్ గౌడకు చెందిన కోత దశలో ఉన్న సుమారు రెండు ఎకరాల అరటి తోటలోకి ప్రవేశించిన ఏనుగుల గుంపు పంటను తిని తోట మొత్తం తొక్కి ధ్వంసం చేశాయి. అలాగే పక్కనే ఉన్న అతని సోదరుడు రాజేంద్ర గౌడకు చెందిన ఒక ఎకరం కోసు పంట ను తొక్కి నాశనం చేశాయి. దీంతో ఆవేదన చెందుతున్న బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకొని పంట నష్టం ఇప్పించాలనికోరుతున్నారు. అంతేకాక అటవీ సమీప ప్రాంతాల్లో ఏనుగుల నుండి పంటల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

సరసమైన ధరలకే డ్రాగన్ ఫ్రూట్

- పేదలందరూ ఆరోగ్యంగా ఉండాలనే -150 కేజీలు అమ్మకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం పంచాయతీ పరిధిలోని సుద్దగుంట గ్రామానికి చెందిన రైతు రమేష్, సుగుణలు ఆధ్వర్యంలో అర్ధ ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంట ఏర్పాటు చేశారు. ఒంగోలు నుండి 150 కిలో మీటర్ల దూరంలో పులిపాడు గ్రామం నుండి జంబో డ్రాగన్ వెరైటీ పింక్ ని 560 మొక్కలు తీసుకొని వచ్చి పోలంలో ఏర్పాటు చేశారు. ఒక్కి మొక్క ఖరీదు 100 రూపాయల అని తెలియజేశారు. ప్రస్తుతం ఏడాది పూర్తి కావడంతో జూన్ నెలలో వంట కోత దశకు రావడంతో దాదాపుగా 150 కేజీలు పైగా కోసి అమ్మకాలు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో కేజీ 100 రూపాయలు మాత్రమేనని వివరించారు. తిరుపతి, చిత్తూరు, పుత్తూరు పట్టణంలో 250 నుండి 300 రూపాయల వరకు అమ్ముతున్నారని ప్రస్తుతం 7 లక్షల రూపాయలు ఖర్చు అయిందని అయితే నిరుపేదలందరికీ అందుబాటులో ఉండే విధంగా 100 రూపాయలకె కేజీ అమ్ముతున్నట్లు తెలిపారు. తినడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెంచడం,షుగర్,బీపీ లకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఉండే రైతులు ఈ పంట పండించాలంటే మొక్కలు కూడా సరఫరా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఫ్రూట్ కావలసినవారు ఈ క్రింది నెంబర్లను 995912590 మధు,9701207070 రమేష్ సంప్రదించాలని కోరారు. ఇప్పటివరకు చిత్తూరు, తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల వారు బలం వద్దకి వచ్చి తీసుకుని వెళుతున్నారని పేర్కొన్నారు.

స్కూళ్ళలో కేడర్ స్ట్రెంత్ అప్డేషన్ పూర్తి చేయాలి

విశాలాంధ్ర -చిత్తూరు : సర్దు బాటు పోస్టులలో బదిలీల పొందిన ఉపాధ్యాయుల కేడర్ స్ట్రెంత్ అప్డేషన్ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి దేవరాజులు రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం చిత్తూరులోని ఎస్టీయు జిల్లా కార్యాలయంలో, చిత్తూరు జిల్లా ఎస్ టి యు ముఖ్య నాయకులు సమావేశం చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి దేవరాజులు రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, రెగ్యులర్ నియామకాలు చేపట్టకపోవడం వల్ల ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు రద్దు చేయడం అన్యాయమని విమర్శించారు. టీచర్ పోస్టుల సర్దుబాటు ప్రక్రియకు సంబంధించి పూర్తి వివరాలు ఖజానా శాఖకు పంపకపోవడం వల్ల వేలాది మంది టీచర్లు జీతాలు పొందలేక, రుణాల బకాయిలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఆర్భాటంగా ప్రారంభించిన హై స్కూల్ ప్లస్ లలో టీచర్లు ఇప్పటికి జీతాలు పొందలేకపోతున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి మోహన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, చిత్తూరు జిల్లా పూర్వ అధ్యక్షులు జి జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ జనార్దన్ రెడ్డి, బుడ్డన్న, సబ్బరాం,పవన్ కుమార్, చంద్రన్, పాల్గున మునిరాజు, రమేష్ రెడ్డి, శంకర్, బిక్కా మురళి, గుణశేఖర్, సుబ్రమణ్యం పిళ్లై, ఆనంద మండడి పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన వి.వి ప్యాడ్స్

విశాలాంధ్ర- చిత్తూరు: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమవుతుంది . ఎన్నికల ప్రక్రియలో ప్రధాన పాత్ర పోషించే వివి ప్యాడ్స్ జిల్లా కేంద్రమైన చిత్తూరుకు భారీ బందోబస్తు మధ్య చేరాయి. వీటిని కలెక్టరేట్లోని గోదాంలో భద్రపరిచారు. 3600 వివి పాట్లు బెంగళూరు బెల్ కంపెనీ నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చి చిత్తూరులోని గోదాంలో భద్రపరిచారు. వచ్చిన వివి ప్యాడ్స్ అన్ని కొత్త కావడంతో టెస్టింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో బెల్ కంపెనీ ఇంజనీర్లు త్వరలో చేపట్టనున్నారు. వీటిని పరిశీలించి బెల్ కంపెనీ ప్రతినిధులు తుది నివేదికను ఎన్నికల సంఘానికి అందజేయనున్నారు.

వైదేహి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాలసముద్రం : వైదేహి హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఆదివారం నాడు పాలసముద్రం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు పలు రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైదేహి హాస్పిటల్ నందు ఉచిత వైద్యం పరీక్షలు చేస్తామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ తులసి యాదవ్ జడ్పిటిసి అన్బలగన్ గురు ప్రసాద్ సర్పంచులు నాయకులు వైదేహి హాస్పిటల్ వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ లో మానవత్వం మంటకలసింది : పీసీసీ మెంబర్

విశాలాంధ్ర - వెదురుకుప్పం : మణిపూర్ లో గత కొంత కాలంగా ఒక తెగ "కుక్కి" జాతి మరొక తెగ "మెయిటి" జాతి పై మానవత్వం మరిచి క్రూర మృగాల్లా రెచ్చిపోయి విచక్షణారహితంగా ప్రవర్తిస్తూ, అమ్మ స్థానంలో వున్న మహిళల పై దాడులు చేస్తూ, వివస్త్రలను చేసి అతి కిరతకంగా నడి రోడ్లపై ఊరేగిస్తూ హత్యలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిద్రపోతుందా అని పీసీసీ మెంబర్ పోటుగారి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేసారు. వెదురుకుప్పంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. మాణిపూర్ ఇంత దారునాలు జరుగుతున్నా ప్రధాని మోడీ కనీసం విచారం వ్యక్తపరచక పోవడం దుర్మార్గం అని ఆయన అన్నారు. మణిపూర్లో ప్రజాస్వామ్యం కూలిపోయిందని, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని పోటుగారి భాస్కర్ డిమాండ్ చేసారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం లో ఇంత వరకు ఎన్నడూ లేని విధంగా దారుణాలు జరుగుతున్నాయని ఒకరకంగా కేంద్రప్రభుత్వమే ఈ దారుణాల్ని ప్రోత్సహిస్తోందా అనే అనుమానము లేకపోలేదన్నారు. ఒక్కోసారి మనం భారతదేశం లో వున్నామా లేక ఒకప్పటి తాలిభాన్ లో వున్నామా అని అనిపిస్తుందన్నారు. రాబోవు ఎన్నికల్లో బీజేపీ తగు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందుకూరి హుమేష్, ఉపాధ్యక్షుడు జయచంద్రన్, కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయం వద్ద మొక్కలు నాటిన సంకల్ప హాస్పిటల్ బృందం

విశాలాంధ్ర-రామచంద్రాపురం : తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రేఖల చేను గ్రామంలో ని శ్రీ జన్మస్థల శివాలయం పరిసర ప్రాంతాలలో పచ్చదనం నెలకొల్పి పర్యావరణాన్ని పరిరక్షించాలనే సదుద్దేశంతో తిరుపతి లోని ప్రముఖ వైద్యశాల సంకల్ప హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వివిధ రకాల పూల మరియు పండ్ల మొక్కలను నాటడం జరిగినది. ఎస్. వి ఇంజనీరింగ్ కాలేజ్ కరకంబాడి విద్యార్థులచే అనేక రకాల పండ్ల జాతులకు సంబంధించిన విత్తనాలను మట్టి ఉండలుగా తయారు చేయించి సుమారు 10వేల సీడ్ బాల్స్ ను జన్మస్థల శివాలయ పరిసర ప్రాంతాలలో వెదజల్లడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవ్ సాయిల్ వాలంటీర్స్, సంకల్ప హాస్పిటల్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ బండ్ల సోమేశ్వర్ మరియు హాస్పిటల్స్ సిబ్బంది,శ్రీ జన్మస్థల శివాలయం ట్రస్ట్ చైర్మన్ కొర్లగుంట గురునాథరెడ్డి, ట్రస్ట్ సభ్యులు మరియు రేఖల చేను గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

పార్టీ కార్యాలయం ప్రారంభం

టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్క వీధిలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యాలయాన్ని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చల్లా రామచంద్రా రెడ్డి ఆదివారం రోజున ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండడం కోసం కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ఈ కార్యాలయం నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు ప్రజల్లో ప్రభుత్వానికి వ్యతిరేకత ఏర్పడడం జరిగిందని వాటిని మనం అనుకూలంగా మార్చుకుని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు పాత పేటకు చెందిన శంకర్ భార్య ఎం రోహిణి(23) 23 తేదీ నుండి కనిపించుటలేదు. వారి కుటుంబీకులు పలమనేరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు సిఆర్ నెంబర్ 79/ 2023 మహిళ మిస్సింగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయినది. ఆమె ఆచూకీ ఇంతవరకు తెలియ రాలేదు. ఎవరికైనా సదరు మహిళ ఆచూకీ తెలిస్తే పలమనేరు అర్బన్ సీఐ 9440 796733, ఎస్సై 9440796734 నెంబర్లకు తెలియజేయాలని కోరారు.

కణం గంగమ్మ ఊరేగింపు

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు నియోజకవర్గంలోని గంగవరం మండలం కల్లుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కణం గంగమ్మ తల్లి గ్రామంలోని పురవీధుల్లో భక్తులకు అంగరంగ వైభవంగా మేళ తాళాలతో విధుల్లో భక్తులకు దర్శనం కల్పించడం జరిగిందన్నారు.అడుగడుగున అమ్మవారికి పూజా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ ప్రహ్లాద,సామాజిక సేవ కార్యకర్త చిన్న,శ్రీనివాసులు, గజేంద్ర,చంగల్ రాయులు,మణి,వినోద్,బాలాజీ, వెంకటేష్, జ్ఞానేంద్ర, శంకర, వేణుగోపాల్, వెంకటరమణ, హేమంత్, శ్రీనాథ్,కుమార్, అభిషేక్,రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

విశాలాంధ్ర- కార్వేటి నగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపం కుమారగిరి కొండపై వెలసి ఉన్న వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో ఆదివారం అభిషేకాలు షష్టి పూజలు అర్చకులు హరిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే కేశవరెడ్డి, కమిటీ సభ్యులు పయని, రెడ్డి కుమార్ ఆచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎక్సైజ్ కేసులో పట్టుబడ్డ వాహనాలు వేలం

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ ఆరు ద్విచక్ర వాహనాలును సోమవారం రోజున 10:30 గంటలకు వేలం వేస్తామని ఎస్బిబి సిఐ సీతారామి రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగలవారు నిర్దేశించిన డిపాజిట్ చెల్లించి వేలం పాడుకోగలరని తెలిపారు పూర్తి వివరాలకు స్థానిక ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించాలన్నారు.

గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని దామలచెరువు గ్రామపంచాయతీ గాండ్లపల్లి లో వెలసియున్న గుర్రప్ప స్వామికి ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి విశేషాలం కరణ చేసి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. పొంగళ్లు పెట్టి స్వామివారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలను వంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య శెట్టి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

కార్మిక పోరాటాలకు పదును పెట్టండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - రేణిగుంట : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక పోరాటాలకు పదును పెట్టి ఉద్యమాలు చేపడదామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ తెలిపారు. రేణిగుంట మండల ఏఐటియుసి -4వ మహాసభ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఆదివారం కె. రాధాకృష్ణ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ , సిపిఐ శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్యలు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకురావడం వల్ల బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అండగా మార్చడం జరిగిందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏఐటియుసి పోరాటాలు సాగిస్తుందని ఆ పోరాటాలలో రేణిగుంట మండలంలో ఉన్న యావత్తు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, 18 నెలల పిఎఫ్ డబ్బులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరగాలని.. పంచాయతీ కార్మికుల వేతనాలు కనీసం రూ. 15,000 పెంచాలని మహాసభలో తీర్మానించడం జరిగిందన్నారు.అదేవిధంగా ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్స్ కు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఈఎస్ఐ-పిఎఫ్ సౌకర్యాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ వర్తించేలా చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రేణిగుంట మండల ఏఐటియుసి -4వ మహాసభ అనంతరం ఏఐటియుసి మండల కార్యదర్శిగా కార్తిక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైఎస్ మణి, మండల సీనియర్ నాయకులు పి మురళి, రేణిగుంట మండల అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, మోహన్ రెడ్డి, అబ్దుల్ రజాక్, సంతోష్, లాజరస్, సెల్వా, గోవిందు, రసూల్, చంద్రకళ, సుబ్బరాజు, షణ్ముగం, గోవిందమ్మ, అమ్ములు, ఉమా, గురవయ్య, ప్రభు, హరి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు భాను, జ్యోతి, ఈ. కృష్ణమూర్తి, మురళి, శన్ముగం, రాములమ్మ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి- నెల్లూరు బస్సు సర్వీసులు ప్రారంభం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి- నెల్లూరు మధ్య ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ సర్వీసులను ఆదివారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి నుంచి నెల్లూరుకు ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మొదట విడతగా శ్రీకాళహస్తి డిపో నుంచి నెల్లూరుకు రెండు సర్వీసులు నడుపుతామన్నారు. ప్రయాణీకుల రద్దీని అనుసరించి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి నుంచి తిరుచానూరు, విజయవాడ, అన్నవరం, విశాఖపట్నంకు కూడా త్వరలో బస్సులు ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. అలాగే ఆలయానికి ప్రత్యేకంగా బ్యాటరీ బస్సులు ఏర్పాటు చేసే విధంగా అధికారులతో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు రాజవర్ధనరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, రత్నం రెడ్డి, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ భాషా, ధర్మకర్తల మండలి సభ్యులు సాధన మున్నారాయల్, జయశ్యామ్, గోరా, చిట్టి వేలు జయగోపాల్, ఫజుల్,బాబు, యతిరాజులు, కొల్లూరు హరి నాయుడు, పఠాన్ ఫరీద్, మధు రెడ్డి, పసల సురేష్, అపోలో నజీర్, శ్రీవారి సురేష్, పులి రామచంద్ర, వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏసి రాయలు, సెక్రటరీ ఎంఎన్ మణి, సీసీఎన్ డెలికేట్ బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకిరెడ్డి, ట్రెజరర్ ఆర్ముగం, జోనల్ లీడర్ శ్యామ్ కుమార్, సూరిబాబు, ఎస్ఎస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు నవోదయతో బంగారు బాట

-సిఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి

నవోదయ దరఖాస్తులకు చివరి తేది 10ఆగస్టు,ప్రవేశ పరీక్ష 20 జనవరి 2024

2023 నవోదయ ఫలితాల్లో 57 సీట్లు సాధించిన విశ్వం విద్యార్థులు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. యస్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ నాణ్యమైన విద్య, గుణనిర్మాణం మరియు వ్యక్తిత్వ సునంపన్నతకు బెంచ్‌మార్క్ అని తెలిపారు,విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తూ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నది జవహర్ నవోదయ విద్యాలయాలు అని,సైనిక్ స్కూల్స్ మన దేశంలోని అత్యుత్తమ సైనిక అధికారిలను తయారు చేయడమే కాకుండా, సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్, మర్చంట్ నేవీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు ఇతర రంగాలలో గణనీయమైన విజయాన్ని సాధించడానికి ఉపయోగపడుతయని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా తిరుపతి విశ్వం విద్యా సంస్థల నందు విద్యార్థులకు సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ ఎంట్రన్స్ టెస్ట్ లకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సాదిస్తు విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తునట్లు తెలిపారు.2023 విద్యా సంవత్సరానికి జాతీయ జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష ఫలితాలోను తిరుపతి విశ్వం విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు, ఆల్ ఇండియా 10వ ర్యాంకుతో పాటు 10 లోపు 6 ర్యాంకులు సాధించి సంచలన ఫలితాలు నమోదు చేశారు అని తెలిపారు.జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడంతో పాటు అత్యుత్తమ మార్కులను విశ్వం విద్యార్థులు సాధించారు.6వ తరగతి గణితంలో 150/150 మార్కులు మరియు ఇంటెలిజెన్స్ టెస్ట్ లో 50/50 మార్కులు,9వ తరగతి గణితంలో 200/200 మార్కులను విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సాధించడం మన రాష్ట్ర విద్యాశాఖకే గర్వకారణమని తెలియజేశారు.పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారింది అని తెలియజేశారు,గత 33 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరగరాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ యస్.విశ్వచందన్ రెడ్డి,కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.పోటీ పరీక్షలకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 93999 76999 / 86888 88802 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు

విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి

విశాలాంధ్ర - తిరుపతి : విద్యారంగ సమస్యల పరిస్కారం కోసం ఈ నెల 25న జరిగే బంద్ ని జై ప్రదం కోసం యూనివర్సిటీ లో ముక్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భం గా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి మాట్లాడుతు..రేపు ఎస్వి యూనివర్సిటీ మెయిన్ బిల్డింగ్ నుంచి బాలాజీ కాలనీ మీదుగా గాంధీ రోడ్,ఆర్టీసీ బస్టాండ్ గాంధీ , రోడ్, ఏయిర్ బైబాస్ రోడ్, అన్నమయ్య సర్కిల్, పల్లి, పద్మావతి మహిళా యూనివర్సిటీ, పద్మావతి డిగ్రీ కాలేజ్, మీదుగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రకాశం భవన్ వరకు బైక్ జత జరుగుతుంది అని తెలియ చేసారు.జగన్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు ఒక మాట, వచ్చిన తర్వాత పూర్తిగా విద్యార్థుల సమస్యలను, పక్కన పెట్టి పూర్తిగా విద్యార్థుల భవిష్యత్ ని నాశనం చేస్తున్నారన్నారు.(విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ , టీచింగ్ , నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రతి విశ్వవిద్యాలయాల అభివృద్ధికి 200 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. రాజకీయ జోక్యాన్ని నివారించి యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలన్నారు., డిమాండ్ల పరిస్కారం కోసం ఈ నెల 25న జరిగే బంద్‌ని విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యం వారు స్వచందంగా బంద్ కి మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సుందర్, నవీన్,రాజు, నగర నాయకులు చంద్ర నాయక్, వేణు,పాల్గొన్నారు.

జూలై 25 న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ : టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-వెంకటగిరి : విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా విద్యాసంస్థలు బంద్ కి పిలుపునివ్వడం జరిగింది.విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసరల ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అనేక రూపాలలో ఆందోళన నిర్వహించిన ఈ ప్రభుత్వానికి చలనం లేదని వాపోయారు . రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చదువు చెప్పే వారు కరువయ్యారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 53వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం:77 వలన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద పీజీ విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు.

వ్యాపారులు తిరుపతి అభివృద్ధికి దోహదపడాలి

తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం సభలో వక్తలు

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహెూత్సవం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్ష తన ఘనంగా జరిగింది. తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్. సర్వసభ్య సమావేశం , నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహెూత్సవం ఆదివారం. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు సుగుణమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, బిజెపి నేత చంద్రా రెడ్డి, జనసేన నేత హరిప్రసాద్, ఏపి ఛాంబర్ అధ్యక్షులు పొట్లురు భాస్కర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఏపి ఛాంబర్ అధ్యక్షులు పొట్లురు భాస్కర్ రావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ ఒకప్పుడు నగరంలో చిన్న చిన్న షాపులు వుండేవని నేడు అవి కొంత అభివృద్ధి చెందాయి అన్నారు. అయితే వాటిని పెద్ద పెద్ద మాల్స్ కబలించాయు అన్నారు. తిరుపతి అభివృద్ధి లో వ్యాపారుల పాత్ర కీలకం అన్నారు. వ్యాపారుల సమస్యల తో పాటు ప్రజా సమస్యల పై కూడా తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ దృష్టి సారించాలని కోరారు.తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపార కార్యక్రమాలే కాకుండ సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. కోవిడ్ సమయం లో వ్యాపారులు అనేక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకున్నారు అని పేర్కొన్నారు. తిరుమల కొండ వుంది కాబట్టి తిరుపతి నగరం లో వ్యాపారాలు జరుగుతున్నాయి అన్నారు. గోవింద రాజ స్వామి దేవాలయం తో తిరుపతి నగర ప్రస్థానం ప్రారంభం అయింది అన్నారు. వ్యాపారులు తిరుపతి సంస్కృతి నీ కాపాడేందుకు కృషి చేయాలి అన్నారు.మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఐకమత్యం తో వ్యాపారులు సమస్యలను పరిష్కరించుకోవలని తమ వైపు నుండి కూడా వ్యాపారులకు పూర్తి సహకారం వుంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నూతన అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు, కార్యదర్శి వాసుదేవన్ , కోశాధికారి అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీసు అధికారులలో సమీక్ష :ఎస్పీ

రెడ్ శాండల్ కేసులపై శ్రద్ధ తీసుకోవాలి.. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉండటానికి వీలు లేదు. త్వరితగతిగా దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేసి పరిష్కరించాలి.. అధికారులకు ఆదేశాలు ఇచ్చిన తిరుపతి జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర -తిరుపతి: జిల్లా పోలీసు కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి జిల్లాలోని ఎస్సై, ఆ పై స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి రెడ్ శాండల్ కేసులపై సమీక్ష ఈ రోజు నిర్వహించారు. జిల్లాలో పెండింగులో ఉన్న రెడ్ శాండల్ కేసులు దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉండటానికి గల కారణాలపై ఆరా తీశారు. పెండింగ్ లేకుండా ఒక కార్యాచరణను రూపొందించి ఎలా అమలు పరచాలో తగు సూచనలు, సలహాల పై దిశానిర్దేశం చేశారు.ప్రతి శనివారం జిల్లాలోని అందరూ తమ పరిధిలో ఉన్న ఎర్రచందనం కేసుల పురోగతిపై సమావేశమై సమీక్షించుకుని, ఈ వారంలో సాధించిన పురోగతిని బేరీజు వేసుకుని వచ్చే వారానికి అమలు చేయవలసిన కార్యాచరణను సమిష్టిగా రూపొందించి దానిని సమర్థవంతంగా అమలుపరిచి ఎర్రచందనం కేసులను పూర్తిగా పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు.కోర్టు సెలవు దినములలో కోర్టు వారు జారీ చేసిన అరెస్టు వారెంట్ లు, సమన్లు, నోటీసులు పెండింగ్ లేకుండా అన్నింటిని పూర్తిగా సంబంధిత వ్యక్తులకు అందజేయాలని కోర్టు కానిస్టేబుల్ లకు సూచనలు చేయవలసిన బాధ్యత సదరు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన వెంకట్రావు కమాండ్ కంట్రోల్ డీఎస్పీ రవికుమార్, డి.సి.ఆర్.బి సి.ఐ చంద్ర శేఖర్ పిళ్ళై పాల్గొన్నారు. ఎస్సై, ఆ పై స్థాయి అధికారులు ఆయా పోలీసు స్టేషన్లు/ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

మణిపూర్‌లో మహిళలపై దాడి అమానుషం

విశాలాంధ్ర - రేణిగుంట : మణిపూర్ లో క్రైస్తవ మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై దాడి చేయడం చాలా దారుణమైన ఘటన అని ఇది దేశానికే మచ్చ వంటిదని సెయింట్ లూక్ లూథరన్ చర్చ్ పాస్టర్ లూథర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పంచాయతీ జీవాగ్రం సెయింట్ లూక్ లూథరన్ చర్చ్ సభ్యులు ఆదివారం మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా శాంతియుత ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లూథర్ బాబు మాట్లాడుతూ మణిపూర్లో క్రైస్తవులపై క్రైస్తవ మందిరాలపై చేస్తున్న దాడులు చాలా దారుణమని అన్నారు వారి చేష్టలు శృతిమించి క్రైస్తవ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ వారిపై దాడి చేయడం యావత్ భారతదేశం కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ద్వేషించదగ్గ విషయం అన్నారు. భారతదేశంలో ఎవరి హక్కులు, స్వేచ్ఛ వారికి ఉంటాయని ఎవరి నమ్మకాలు వారికి ఉంటాయని, ఎవరి అభిప్రాయాలు వారికుంటాయని ఒకరి హక్కును, స్వేచ్ఛను, అభిప్రాయాన్ని, విశ్వాసాన్ని పక్క వారు గౌరవించాలని అన్నారు. భారతదేశంలో అందరూ ఒకటేనని అందరూ కలిసి ఉంటేనే దేశానికి మంచి పేరు అభివృద్ధి జరుగుతుందన్నారు భారతదేశంలో ఇంకెక్కడ మణిపూర్ వంటి సంఘటనలు జరగకూడదని ఆ విషయంపై ప్రార్థనలు కూడా చేస్తున్నామన్నారు మణిపూర్ ఘటన చాలా బాధాకరమైన విషయం అని అందుకు ఈ నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు ఈ నిరసన కార్యక్రమం ద్వారా అధికారులకు పాలకులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు అందరికి ఈ విషయంపై అవగాహన వచ్చు ఇటువంటివి మన ప్రాంతాలలో సైతం జరగకూడదనే ఈ నిరసన కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ అధ్యక్షుడు దివాకర్ కమిటీ సభ్యులు చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనోవికాసమే ప్రగతికి సోపానం

- ప్రముఖ మనోవికాస నిపుణులు దొరై రాజ్

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: మనోవికాసమే ప్రగతికి సోపానమని ప్రముఖ మనోవికాస నిపుణులు దొరై రాజ్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుగంగ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఆదివారం యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ (యస్) ఆధ్వర్యంలో విద్యార్థులకు మనోవికాసం పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దొరైరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే అందుకు తగిన ముందస్తు ప్రణాళిక ఆవశ్యకమన్నారు. లక్ష్యసాధనలో ఎదురయ్యే ఆటంకాలను ఆయుధాలుగా మార్చుకొని ముందుకు సాగాలని చెప్పారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వాళ్ల సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఒత్తిడిని అధిగమించాలని మానవ సంబంధాలు మెరుగుపరచుకోవాలని సూచించారు. పాజిటివ్ విజిబిలిటీ ఉండాలని ఏ పనిని ఎప్పుడు చేయాలో అప్పుడే పూర్తి చేయాలని వాయిదాలు వేయడం సరికాదని చెప్పారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు చేరువ కావాలంటే నిర్ణయం, స్పష్టత, గడువు, విశ్లేషణ, రూపకల్పన, ప్రయత్నం, సాధన అనే ఏడు అంశాలను అధిగమించాలని తెలిపారు. అనంతరం యస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు దొరై రాజ్ రచించిన శిఖరాగ్రస్థాయికి చేరుకోవాలనుందా పుస్తకాలు, చెప్పులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో యస్ సంస్థ అధ్యక్షులు హేమ కుమార్, ప్రిన్సిపాల్ లలితమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సంస్థ సభ్యులు కాంగ్రెస్, రమేష్, కణ్ణన్, శ్రీను, చంద్ర, సురేష్, సీఆర్పీలు ప్రదీప్, మునిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

108 కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : 108 అత్యవసర అంబులెన్స్ సర్వీస్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ ఆదివారం తిరుపతి యశోదనగర్ లోని వేమన విజ్ఞానకేంద్రం నందు జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే 108 ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు.కరోనా లాంటి విపత్తు పరిస్థితిలో వారి ప్రాణాలను సైతం ప్రక్కనపెట్టి, ప్రజల ప్రాణాలు కాపాడిన 108 ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నికోవడం జరిగింది. తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం.అధ్యక్షుడు కె.మహేష్, ప్రదానకార్యదర్శిగా ఆర్.మునిరాజ,కోశాధికారిగా కేశవులు వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సునీల్ ఉపాధ్యక్షుడు వి.శ్యామ్, సంయుక్తకార్యదర్శిగా యం.పెంచలయ్య, 7 మంది కార్యవర్గ సభ్యులను, యూనియన్ గౌరవ అధ్యక్షుడుగా టి. రామక్రిష్ణను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు, జి.బాలసుబ్రహ్మణ్యం మరియు సభ్యులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే విజయం సాధిస్తాం

- జనసేన జెండా ఎగరవేస్తాం

విశాలాంధ్ర-తిరుపతి: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సభ్యత్వాలను నమోదు చేయించిన ప్రతి ఒక్కరికి ఆదివారం సభ్యత్వం కు సంబంధించిన కిట్లను జిల్లా అధ్యక్షులు డా. హరి ప్రసాద్, ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి ల చేతుల మీదుగా కిట్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్ర రాజకీయాలు వేరు, పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేసిన తర్వాత నుంచి వేరు అని, ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పని చేస్తే రాబోయే రోజుల్లో జనసేన జెండాను ఎగరవేయడం ఖాయమని, జనసేన అధినేతను ముఖ్యమంత్రి చేసుకొని తీరుతామని, అధికార పార్టీకి ఒక జనసేన పార్టీనే ప్రత్యర్థి పార్టీ అని ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన రేపు పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి కాకుండా ఎవరూ ఆపలేరని మరియు పార్టీ బలోపేతం కోసం కృషి చేసి రాయలసీమలోనే మొట్టమొదటి స్థానంలో నిలిపేలా సభ్యత్వాలను నమోదు చేయించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా చిన్నారి కేశఖండన కార్యక్రమం

నిండు మనసుతో ఆశీర్వదించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర రామచంద్రాపురం : మండలం కోటకాడపల్లిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు చిన్నపరెడ్డి మేనకోడలి కేశఖండన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారిని నిండుమనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఉమ్మడి నెల్లూరు జిల్లా లోని సూళ్లూరుపేట లోని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ వారి అధ్వర్యం లో ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంకు విశేష స్పందన వచ్చింది, కొగిలి జయరామిరెడ్డి చారిటబుల్ సొసైటీ వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం లో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వారు వైద్య సేవలు అందజేశారు, ఈ శిబిరంను డాక్టర్ పరమేశ్వరరావు చేతులు మీదుగా ప్రారంభించారు, మొత్తం 230 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఇందులో 70 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ వారి సహకారంతో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వారు తిరుపతికి తరలించి, వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నారు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆదిశేషా రెడ్డి,కార్యదర్శి శ్రీనివాసులు జెట్టి, ప్రాజక్టు చైర్మన్ వసుంధర అధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఈ శిబిరం నిర్వహణకు సహకారం అందించిన కొగిలి సురేష్ రెడ్డి ని లయన్స్ క్లబ్ సభ్యులు కాళంగి ప్రభాకర్ చేతులు మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కొగిలి జయరామి రెడ్డి చారిటబుల్ సొసైటీ కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు కృష్ణ రెడ్డి, రాజేష్, మోహన్ పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం జైన్ సంఘం ఆధ్వర్యంలో చెన్నై మెట్రో మహావీర్ క్లబ్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు మందులు, కళ్లద్దాలను ఉచితంగా అందించారు. గూడూరు పట్టణ, చుట్టుపక్కల గ్రామాల నుంచి కంటి సమస్యలు ఉన్న వారు వచ్చి పరీక్షల నిర్వహించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలను అందించారు. జైన్ సంఘం సభ్యులు ధార్మీ చంద్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎనిమిది వైద్య శిబిరాలు నిర్వహించి 1100 మందికి కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ కుమార్, సుభాష్, అజిత్, చిన్న రాజ్, నిలీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కులదేవతల పూజలకు ఆంక్షలు లేవు

-అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజ తీర్థంలో కుల దేవతల పూజలకు ఎలాంటి ఆంక్షలు లేవని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం భరద్వాజ తీర్థంలో కులదేవతలకు పొంగళ్ళు పెట్టడానికి వెళ్లిన స్థానికులను అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డులు అభ్యంతరం పెట్టడంపై పలువురు స్థానికులతో పాటు హిందూధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో అంజూరు తారక శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన స్పందించి అక్కడ విధులు ఉన్నవారిని ఎలాంటి ఆంక్షలు పెట్టవద్దని ఆదేశించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి స్థానికులకు పానగల్ ఏరియాలో ఉండేవాళ్ళు ఏపీ సీడ్స్ లో, బ్రిడ్జి కి ఇటువైపు ఉన్నవారు భరద్వాజ తీర్థంలో తమ కులదైవాలకు పుట్టువెంట్రుకలు సమర్పించడం, వివాహ తదితర శుభకార్యాల ముందు కులదేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అలాంటి వాటికి ఎక్కడా అభ్యంతరాలు పెట్టడానికి వీలు లేదన్నారు. అయితే ఇక్కడ జంతుబలికి అనుమతి లేదన్నారు. పొంగళ్ళు పెట్టి పూజలు చేసుకోవడానికి అభ్యంతరం లేదని తెలిపారు. భక్తులు ఇది గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు సరుకులు పంపిణి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సంస్థ వారు ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. శ్రీ కాళహస్తిలో గత కొన్ని సంవత్సరాలుగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హాండ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ వాయు వైమానిక దళం ఎయిర్ కమోడోర్ శెట్టిపల్లి శ్రీనివాస్, విశిష్ట సేవా మెడల్ గ్రహీత, పాల్గొని ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసర సరుకులను అందజేశారు. భారతీయ వాయు వైమానిక దళం ఏర్ కమోడోర్ శెట్టిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 139 నెలలుగా పట్టణంలోని పేదవారికి, ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్న హెల్పింగ్ హ్యాండ్ సంస్థ అధినేత మునీర్ భాష, అలాగే సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ హెల్పింగ్ హ్యాండ్ సంస్థను ఆదర్శంగా తీసుకొని పేదవారికి సహాయం చేయాలని ఆయన దాతలను కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ శెట్టిపల్లి సురేష్, శెట్టిపల్లి సుబ్రహ్మణ్యం, శెట్టిపల్లి రాము. గరికిపాటి రమేష్ న్యాయవాది, రాజేశ్వరరావు న్యాయవాది, పోలూరు హరినాథ్, ఢిల్లీ కుమార్, బాబా ఫరీద్, పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు జస్టిస్లు దుర్గాప్రసాదరావు, ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్,ఎమ్మెల్యే నవాజ్ భాష సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్, బేబీ సినిమా చిత్ర పరిశ్రమ యూనిట్ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దర్శనానంతరం రంగనాయక మండపంలో స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు.

పత్రికా ప్రకటన

తిరుపతి జిల్లా గ్రామ కాపురస్తుదు అయిన నేను మేరువ పల్లంపాటి సరస్వతి భర్త నరసింహులు రాజా వీధి వెంకటగిరి వాస్తవ్యురాలికి చెందిన క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని తేదీ 4/6/2022 సంవత్సరం నా విక్రయ అగ్రిమెంట్ ద్వారా అక్షరముల 22 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి పూర్తి పైకం చెల్లించి స్వాధీన పరుచుకొని ఉన్నాను. షెడ్యూల్ ఆస్తి చెందిన ఒరిజినల్ పత్రాలను తమ ఆధీనంలో లేవని, అది వచ్చిన తర్వాత నేను కోరినప్పుడు రిజిష్టర్ నా పేరుతో చేస్తామని వాగ్దానం చేసి అగ్రిమెంటు సదురు తేదీన వ్రాసి ఇచ్చినది. నేను ఎప్పుడూ రిజిస్టర్ చేయమని అడిగినను కాలయాపన చేస్తూ ఉన్నది. ఈమధ్య నాకు తెలియడంతో సదురు మేరువ పల్లంపాటి సరస్వతి వైఫ్ ఆఫ్ నరసింహులు గారు సదరు షెడ్యూల్ ఆస్తిని మోసపూరితంగా తన కుమారుడైన ఎం.ఆనంద్ తండ్రి నర్సింహులు పేరిట 6/3/2023 తేదీన రిజిస్టర్ సెటిల్మెంట్ రాసి నన్ను మోసం చేస్తున్నారు. మరల వారిరువురూ తల్లి కుమారుడు వేరొకరికి అమ్మే ప్రయత్నంలో ఉన్నారని తెలియచున్నది. కావున యావన్మందికి తెలియజేయడమేమనగా ఎవరు కొన్నను చెల్లదని సదరు స్థలం నా స్వాధీనంలో ఉన్నదని తెలియజేయడమైనది కాదని ఎవరైనా దానికి విక్రయమునకు గాని మరి ఇతర లావాదేవీలు జరిపినచో నేను తీసుకోబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుతారని తెలియజేయడమైనది..

షెడ్యూల్

సర్వేనెంబర్: 294-9, విస్తీర్ణం:23 సెంట్లు లో 440 చదరపు గజాలు లేక 55 అంకణాల ఖాళీ స్థలం,**హద్దులు:** తూర్పు,పడమర పార్వతమ్మ స్థలం మరియు కర్ణాటకం పాపయ్య స్థలం, **పడమరు**- రోడ్డు. **ఉత్తరం**- కర్ణాటకం పాపయ్య ఖాళీ స్థలం, **దక్షిణం**- గవర్నమెంట్ రోడ్డు.

ఇట్లు

మేరువ సురేంద్ర తండ్రి తిరుపాలు

మల్లమ్మ గుడి వీధి, వెంకటగిరి మున్సిపాలిటీ